9న తునికి షర్మిల రాక

ప్రజాశక్తి - రౌతులపూడి

ఈనెల 9న తుని పట్టణంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పర్యటించనున్నారని ప్రత్తిపాడు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఉమ్మడి వెంకట్రావు తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ పాలన తీసుకొచ్చేందుకు షర్మిల రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని, అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా షర్మిల రెడ్డి పర్యటనలు చేస్తున్నారని తెలిపారు. దీనిలోభాగంగానే ఈ నెల 9న తుని లో జరుగుతున్న ఆమె పర్యటనను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎనుమల రాజా, ఎస్‌సి సెల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

సేవలు సరే...నిర్వహణ ఎలా..?

- సిబ్బందికి భారంగా మారిన ఖర్చులు
- స్టేషనరీ, ఇంటర్నెట్ బిల్లులు అందని వైనం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నా లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. ఈ వ్యవస్థ ద్వారా ప్రారంభంలో ఉచితంగానే సేవలు అందించింది. కొద్దికాలం అనంతరం రుసుములతో కూడిన సేవలను ప్రారంభించింది. ఇందు కోసం సచివాలయ సిబ్బందిని నియమించింది. అయితే ఈ సచివాలయాల నిర్వహణ కోసం ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులను కేటాయించలేదు. దాంతో స్టేషనరీ బిల్లులు సహా కొన్నిచోట్ల ఇంటర్నెట్ బిల్లులు సైతం చెల్లించడానికి సిబ్బంది నానా ఇబ్బందులు పడుతు న్నారు. పలుచోట్ల పంచాయతీలపైనే ఈ భారం పడుతుంది. ఇప్పటికే ఆయా పంచాయతీలు ఇప్పటికే ఆర్థిక భారంతో సతమతమవు తున్నాయి. ఈ నేపథ్యంలో సచివాలయాల నిర్వహణ భారాన్ని భరిం చలేక పంచాయతీల కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. కొన్నిచోట్లయితే సచివాయల సిబందే తమ జేబుల్లో సొమ్ములను ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

2019 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 319 వార్డు, 1271 గ్రామ సచివాలయాలు మొత్తంగా 1590 సచివాలయాల్లో 18 విభాగాల్లో 13,650 పోస్టులు మంజూరు చేసింది. జిల్లాలో ఉన్న కొన్ని సచివాలయాలకు మూడు నెలలకు ఒకసారి రూ.1500 మాత్రమే అరకొర సొమ్ములు ఇస్తున్నా అవి ఏ మూలకూ సరిపోవడం లేదని ఉద్యో గులు గగ్గోలు పెడుతున్నారు. ఇవి కూడా పాత బకాయిలు అంటూ గత ఏడాది జూన్లో మాత్రమే ఇచ్చారు. ఆ తర్వాత నుంచి ఒక్క రూపాయి కూడా విదల్చలేదు. సచివాలయ సిబ్బంది నిర్వహణ ఖర్చులు పేరుతో పంచాయతీలకు బిల్లులు పెడుతున్నారు. నిధులు అందుబాటులో ఉంటే పంచాయతీలు కొన్ని చోట్ల ఇస్తున్నారు. చాలా పంచాయతీలు నిధుల సమస్య వెంటాడుతుండడంతో స్టేషనరీ కొనుగోలు కోసం సిబ్బంది అరువు పెడుతున్నారు. సామాగ్రి కొనుగోలు, ప్రింటర్ల నిర్వహణ, ఇంటర్నెట్, కరెంటు బిల్లులు, సంక్షేమ పథకాల లబ్ధిదా రులకు ప్రింటింగ్ తీసే పేపర్లు ఇలా పలు అవసరాల కోసం ఖర్చులు పెరిగిపోతున్నాయి. వీటి కోసం పంచాయతీలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సంఘాల నిధులను ఖర్చు చేస్తున్నాయి. చిన్న పంచాయతీలకు ఈ ఖర్చుల భారం ఎక్కువగా ఉంటుంది. పారిశుధ్య సిబ్బంది జీతాలు, వీధి దీపాల నిర్వహణ వంటి అవసరాల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దానికి తోడు సచివాలయాల నిర్వహణకు కూడా వీటిపైనే ఆధారపడుతున్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సేవలందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభత్వం నిర్వహణ ఖర్చులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని సచివాలయ సిబ్బంది కోరుతున్నారు.

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు బేబిరాణి

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా...

16న దేశవ్యాప్త బంద్

ప్రజాశక్తి - కాకినాడ

మోడీ ప్రభు త్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగు తున్న దేశవ్యాప్త బంద్‌ను జయ ప్రదం చేయాలని కేంద్ర కార్మిక, రైతు సం ఘాల నేతలు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఐఎన్‌టియుసి తెలుగు రాష్ట్రాల కార్య నిర్వాహక కార్యదర్శి తాళ్లూరి రాజు అధ్యక్షతన మంగళవారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి.బేబి రాణి, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాజ బాబు మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టు బాటు ధర చట్టం చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలనే డిమాండ్లతో బంద్ జరుగుతుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా పంట రుణాలు, గుర్తింపు కార్డులు, పంట నష్టం అందించాలని కోరారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 ఏళ్ల సమయంలో పేదరికం 30 శాతం పెరిగిందని, కరోనా కంటే ముందే దేశం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబ డిందని, పారిశ్రామిక ఉత్పత్తి గణనీయంగా పడి పోయిందని, నిరుద్యోగం 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగిం దని అన్నారు. 75 ఏళ్లుగా ప్రజల సంపదతో నిర్మిం చుకున్న సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అప్ప గించడమే లక్ష్యంగా మోడీ విధానాలు పనిచేస్తున్నా యని విమర్శించారు. ఈ బందులో ఉద్యో గులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వ్యా పారులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 8న కాకి నాడలో విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించాలని, 9,10 తేదీల్లో పరిశ్రమలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు, వ్యాపార సంస్థలకు బంద్ నోటీసులు అందించాలని, 13, 14 తేదీల్లో ఆటో ప్రచారం నిర్వ హించాలని, 16న బంద్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వివిధ కార్మిక, రైతు సంఘాల నాయకులు అంజిబాబు, దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, మలకారమణ, రొంగల ఈశ్వరరావు, రాజా, ఎం.వెంకటరమణ, పాల్గొన్నారు.

విజ్ఞాన్ మహోత్సవ్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గండేపల్లి

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ(గుంటూరు)లో నిర్వహించిన నేషనల్ లెవెల్ యూత్ ఫెస్టివల్ (విజ్ఞాన్ మహోత్సవ్)లో సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. మెకానికల్ విభాగానికి చెందిన కె.దుర్గాప్రసాద్ 400 మీటర్ల రన్నింగ్ రేస్‌లో మొదటి స్థానం, 800 మీటర్ల రన్నింగ్ రేస్‌లో రెండో స్థానంలో నిలిచి బంగారు, వెండి పతకాలను సాధించాడు. పెట్రోలియం విభాగానికి చెందిన టి.మెహెరి 3 వేల మీటర్ల రన్నింగ్ రేస్‌లో మూడో స్థానంలోనూ, 4,400 రిలే రేస్‌లో మొదటి స్థానంలో నిలిచాడు. డేటా సైన్స్ విభాగానికి చెందిన జి.వర్ష లాంగ్ జంప్‌లో రెండో స్థానంలోనూ, 800 మీటర్ల రన్నింగ్ రేస్‌లో మూడో స్థానంలో నిలిచాడు. కంప్యూటర్ బ్రాంచ్‌కు చెందిన గడికొయ్య ధ్రువిత్ వక్తృత్వ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ డోలా సంజయ్.ఎస్ తెలిపారు. విజేతలను మరియు శిక్షణ ఇచ్చిన కోచ్ అఖిల్, దీపికలను కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, కళాశాల సాంస్కృతిక శాఖ కోఆర్డినేటర్ ప్రొఫెసర్. తెలుగు నీలిమ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ప్రతాప్ రెడ్డి అభినందించారు.

విజేతలతో విద్యా సంస్థల అధ్యాపకులు

నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి - పెద్దాపురం

నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా అవసరమని డిఎస్‌పి లతాకుమారి అన్నారు. మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అధికారుల తో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నేరాల అదుపునకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృషి సారించాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ల వారీగా కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఎస్ఐ వి.సురేష్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేశారు. ఈ సమావేశంలో పెద్దాపురం సిఐ రవికుమార్, పలువురు సిఐలు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి లతాకుమారి

డిఆర్‌ఒగా బాధ్యతలు స్వీకరించిన నాయక్

ప్రజాశక్తి - కాకినాడ

కడప జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డి.తిప్పేనాయక్ మంగళవారం కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్‌ఆదిత్యలను మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌ను కలిసిన డిఆర్ఓ నాయక్

15లోగా ఈ-క్రాఫ్ ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి - పిఠాపురం

ఈ క్రాఫ్, ఇకెవైసి ప్రక్రియను ఫిబ్రవరి 15 నాటికి వంద శాతం పూర్తి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ వ్యవసాయ శాఖ అధికారి బివిఎస్.హరి ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని మూడు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయ శాఖ అధికారులు, విఎఎ, విహెచ్, విఎస్‌ఎల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు ఇ క్రాఫ్, ఇకెవైసి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా అవుతున్న ఎరువులు విక్రయాలపై ఆరా తీశారు. రబీ పంట సాగుకు నీటి ఎద్దడి ఉన్నట్లు అయితే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

6వ రోజుకు శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేస్తునన శానిటేషన్ కార్మికులు

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకి నాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన మంగళవారానికి 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్‌కుమార్, మహిళా నాయకురాలు బి.మంగతాయారు మాట్లాడుతూ గత 20 సంవత్సారాలు జిజిహెచ్‌లో కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్‌గా పని చేస్తున్నామన్నారు. యజమానులు చెల్లించవలసిన పిఎఫ్ వాటా కూడా కార్మికుల జీతాల నుంచే కోత పెట్టడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ, యూనియన్ నాయకులు ఆర్.రమేష్, జె.శేషు, ఎస్.వాసు, చంద్రకళ, పుష్ప, కుమారి పాల్గొన్నారు.

అభ్యర్థనలను నిశితంగా పరిశీలించాలి: కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యర్థనలను, అభ్యంతరాలను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్‌ఆదిత్య, వివిధ నియోజకవర్గాల ఇఆర్‌ఒలతో కలిసి ఓటర్ల జాబితాపై సమీక్షించారు. ఫాం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం, తుది ఓటర్ల జాబితాలోని సమస్యలు, మార్పులు చేర్పులు, 18-19 ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ కేంద్రాలు, ఇవిఎంలు, వివిపాడ్స్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు, సెక్టోరియల్ సిబ్బంది నియామకం, శిక్షణ, మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఖాళీల భర్తీ వివరాలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇఆర్‌ఒలు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలన్నారు. తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయాలన్నారు. జనవరి 22న ముద్రించిన తుది ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు మార్పులు, చేర్పులు, బదలాయింపు వంటి అంశాలకు సంబంధించిన ఫారం 6, 7, 8లను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరించాలన్నారు. ఓటరు జాబితాలో ఫోటోలు సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 18-19 వయసు మధ్య ఉన్న యువతను ఓటర్లుగా నమోదు చేయడంతోపాటు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇవిఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద విద్యుత్, తాగునీరు, వాహనాల రూట్ మ్యాప్ ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాలలో ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతి మండలానికి ఒక మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు వివరాలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ డిఆర్ఓ కె.శ్రీరమణి, కమిషనర్ జె.వెంకటరావు, కెఎస్ఇజెడ్ ఎస్‌డిసి కెవి.రామలక్ష్మి, కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు ఇట్ల కిషోర్, జె.సీతారామరావు, బిసి కార్పొరేషన్ ఇడి అద్దంకి శ్రీనివాసరావు, డిపిఒ కె.భారతిసౌజన్య, ఎపిఇపిడిసిఎల్ ఇఇ ప్రసాద్, ఆర్‌టిసి ఆర్ఎం ఎం. శ్రీనివాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

పారదర్శకంగా ఓటు హక్కును వినియోగించాలి

ప్రజాశక్తి - కరప

ఎటువంటి ప్రలోభాలకు తావు లేకుండా పారదర్శకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంఇఒ పి.సత్య నారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని వేములవాడ ఉన్నత పాఠశాలలో క్రమ బద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యంపై ఓటర్లకు అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ వ్యక్తి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసు, రాజు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - జగ్గంపేట, కిర్లంపూడి

మండలంలోని కాండ్రేగుల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మంగళవారం టిడిపిలో చేరారు. ఇర్రిపాక శివాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో గ్రామానికి చెందిన బోదిరెడ్డి చిన్నయ్య, బోదిరెడ్డి పార్వతీశ్వరరావు, అడబాల బాబురావు, బండారు శ్రీనివాసు, సోమిశెట్టి ఏసుబాబు, సురాబత్తుల శివ, కొప్పన శివ టిడిపిలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో వైసిపి పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితి వచ్చిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కంచుమర్తి రాఘవ, బుర్రి భీముడు, యల్లపు దొరబాబు, రామిశెట్టి పాపారావు, బోదిరెడ్డి కామేశ్వరరావు, బోదిరెడ్డి సత్యనారాయణ, కామన దొరబాబు తదితరులు పాల్గొన్నారు. కిర్లంపూడి మండలంలో పాలెం గ్రామంలో అడబాల కొండబాబు ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు, సింహాద్రిపురం గ్రామంలో వైస్ సర్పంచ్ నంది రాజారావు, నంది బాలకృష్ణ తన అనుచరులతో వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో వైసిపి నుంచి టిడిపిలో చేరిన వారికి కండువా కప్పిన జ్యోతుల నెహ్రూ

గర్భిణులకు పోషకాహారం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అవసరమని సత్య స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఛీఫ్ రేడియాలజిస్ట్ డాక్టర్ కాద వెంకటరమణ అన్నారు. రూరల్ మండలం తమ్మవరం గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ పర్యవేక్షణలో సత్య చారిట బుల్ ట్రస్ట్, 'హెన్' ప్రాజెక్ట్ ఆధ్వ ర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత హిమోగ్లోబిన్ పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే కోడి గుడ్డును గర్భిణీ స్త్రీలు మూఢనమ్మకంతో తినడం లేదన్నారు. గుడ్డులోని పోషకాలు కడుపులో పెరుగుతున్న బిడ్డ ఎదుగుదలకు ఎంతో మేలు చేస్తాదన్నారు. గుడ్డులో లభించే విటమిన్ బి12, కోలిన్ ఆరోగ్యకరమైన మెదడు అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తుందని వివరించారు. ఐసిడిఎస్ అధికారిణి వై.లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల సంక్షేమానికి ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న పథకాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మవరం, పెనుమర్తి, పండూరు గ్రామాలకు హెచ్‌బి పరీక్షలను నిర్వహించారు. అనంతరం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెన్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అల్లూరి సురేంద్ర, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులోమాట్లాడుతున్న డాక్టర్ వెంకటరమణ

కార్టూ'నిజం'

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన అవసరం

సదస్సులో మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ అధికారిని సుజాత

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన అవసరమని పతంజలి ఫుడ్స్ డిజిఎం డి.రవీంద్ర అన్నారు. మండలంలోని ఆనూరు కొండపల్లి గ్రామంలోని నల్లల లోవరాజు ఆయిల్ ఫామ్ తోటలో మంగళవారం ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఉద్యాన శాఖ అధికారి ఎన్.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విస్తరణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం వంటి అంశాలపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. తద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు నని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, తెగుళ్ల నివారణ వంటి అంశాలపై మండల ఉద్యాన అధికారి ఎన్.సుజాత వివరించారు. పతంజలి ఫుడ్స్ మేనేజర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గెలల కోత సమయం, నాణ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫీల్డ్ ఆఫీసర్ డి ఎల్.వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఎం.వెంకటసాయి, చంద్రరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావు అన్నారు. నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా డ్వాక్రా రుణమాఫీ నాలుగు విడతలుగా పూర్తి చేశారన్నారు. కులమతాలకు అతీతంగా 45 నుంచి 60 సంవత్సరాలు గల మహిళలకు రూ.75 వేల, చేయూత ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందచేశారని తెలిపారు. డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్‌లు శిడగం త్రివేణి, మసిరపు బుజ్జి, వార్డు కౌన్సిలర్లు అలమండ చలమయ్య, దళె కిషోర్, సామంతుల హైమావతి, కోరాడ రామలక్ష్మి, తొండారపు రాంబాబు, సుంకర సుబ్బారావు, ఎస్ హైమావతి, సిహెచ్‌సి ఛైర్మన్ జువ్వెన వీర్రాజు, ఎఎంసి డైరెక్టర్ పైల విజయ్, కమిషనర్ కె.శివప్రసాద్, మేనేజర్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

216వ నెంబరు హైవేపై డివైడర్లు అవసరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి-216పై ప్రమాదాల నివారణకు డివైడర్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, వళ్ల రాజు, దుప్పి అదృష్టదేవుడు ఓ ప్రకటనలో తెలిపారు. కాకినాడ నుంచి తాళ్ళరేవు మీదుగా అమలాపురం వరకు నిర్మాణంలో ఉన్న 216 జాతీయ రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రహదారి నిర్మాణం ప్రారంభం నుంచి జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతి చెందారని తెలిపారు. ఈ ప్రమాదాల నివారణకు తక్షణమే డివైడర్లు ఏర్పాటు చేయడంతోపాటు, నాలుగు రోడ్ల జంక్షన్లు, మలుపులు ఉన్న ప్రాంతాల్లో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

'పల్లెకు పోదాం' సన్నాహక సమావేశం

ప్రజాశక్తి - కిర్లంపూడి

ప్రత్తిపాడు గ్రామంలో సరయూ ఫంక్షన్ హాల్‌లో ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ, పల్లెకు పోదాం సన్నాహక సమావేశం ఘంటా బాలుదొర అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్‌రాజు, రావూరి సుధ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్‌కుమార్, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు సింగిలిదేవి సత్తిరాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ లక్ష్మణరావు

370 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రామవరం జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న 370 కేజీల గంజాయిని జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్టేషనులో మీడియా సమావేశంలో సిఐ లక్ష్మణరావు వివరాలను వెల్లడించారు. ఒరిస్సాలోని చిత్రకొండ గ్రామంలో మోటూ అనే వ్యక్తి 370 కేజీల గంజాయిని తీసుకొచ్చి గండేపల్లి మండలం మురారి గ్రామ పరిధిలోని పోలవరం కాలువ వద్ద దాచిపెట్టి హర్యానాకు చెందిన ఇబ్రహం, జున్జ్ అనే ఇద్దరు వ్యక్తులకు అమ్మకం చేశాడు. వీరు ఆ గంజాయిని మహారాష్ట్రకు చెందిన కంటైనర్‌లోని సీక్రెట్ అరలో లోడ్ చేసి బయలుదేరారు. అయితే మార్గమధ్యలో రామవరం వద్ద గంజాయి తరలిస్తున్న వాహనం మరమ్మతుకు గురయ్యింది. దీంతో రామవరం వద్ద గల హర్యానా రాజస్థాన్ దాబా వద్ద ఆ వాహనికి మరమ్మతులు చేస్తుండగా ఆ వాహనంలో గంజాయి ఉన్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ నాగార్జునరాజు, సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో గంజాయిని తరలిస్తున్న ఇబ్రహిం, జున్జ్‌లను అరెస్టు చేసి రూ.7.50 లక్షల విలువ చేసే 370 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. గంజాయితో ఉన్న కంటైనర్‌తోపాటు, మూడు సెల్‌ఫోన్లు, రూ.1500 నగదును స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మోటూను త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

వాహనదారునిపై గంజాయి బ్యాచ్ దాడి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బీచ్ రోడ్డులో గంజాయి బ్యాచ్ చెందిన కొందరు యువకులు వాహనదారుడిపై దాడికి పాల్పడ్డారు. అతని వద్ద నగదును దోచుకున్నారు. తిరిగి దాడి చేయడంతో ప్రాణభయంతో వారి నుంచి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించిన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఉప్పాడకు చెందిన ఒక వ్యక్తి సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు తన సోదరుడిని తీసుకొచ్చేందుకు కాకినాడ బీచ్ రోడ్డు మీదుగా వెళ్తున్నాడు. అయితే ఎస్‌పిఇఎల్ దాటిన తరువాత మత్తులో ఉన్న కొందరు యువకులు ఆ వాహనదారుడిని అడ్డుకున్నారు. డబ్బులు డిమాండ్ చేశారు. ఎందుకు ఇవ్వాలంటూ ప్రశ్నించడంతో అతనిపై దాడికి పాల్పడి జేబులో ఉన్న నగదును లాక్కున్నారు. వారి నుంచి తప్పించుకుని వెళ్లే క్రమంలో రాళ్లతో దాడికి పాల్పడ్డారు. దీంతో బాధితుడు ఊరిలోకి వచ్చి తన స్నేహితులకు చెప్పగా అందరూ కలిసి సంఘటనా ప్రాంతానికి వెళ్లారు. అయితే అప్పటికే దాడికి పాల్పడిన దుండగులు వెళ్లిపోయారు. దీంతో బాధితుడు కొత్తపల్లి స్టేషన్‌కు వచ్చి జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ స్వామినాయుడు మీడియాతో మాట్లాడుతూ జరిగిన సంఘటనపై కేసు నమోదు చేశామని, బీచ్ రోడ్‌లో పెట్రోలింగ్ చేస్తున్నామని, ఎవ్వరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బీచ్ రోడ్డులో నిఘాను పెంపుదల చేస్తామని, ప్రజలు ఆద్యైర్యపడవద్దని తెలిపారు.

సహితా విద్యా ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి - పెద్దాపురం

సహితా విద్యా ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎంపికైంది. మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో సంఘం నూతన అధ్యక్షులుగా బి.దుర్గాప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే మహిళా అధ్యక్షులుగా సిహెచ్. వాణిచేద్య, ఉపాధ్యక్షులుగా పి.వెంకటలక్ష్మి, బి.నారాయణరావు, జనరల్ సెక్రెటరీగా బి.నాగార్జున, సహాయ కార్యదర్శిగా సిహెచ్. చౌదరి, కోశాధికారిగా ఎస్.లోవ, సహా కోశాధికారిగా జి.ప్రసన్నకుమార్, సభ్యులుగా ఎస్.నాగేశ్వరరావు, ఆర్ నారాయణరావు, ఎం.రాజేష్ బాబు, జె.కుమార్‌రాజా, ఎం.ఆర్‌రాజు, పి.జ్యోతి ఎంపికయ్యారు.

పట్టాలను పంపిణీ చేస్తున్న దొరబాబు

వైసిపితోనే సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల సాకారం వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం వాలు తిమ్మాపురం రహదారిలోని టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమం ఛైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 13 లక్షల మంది పేదలకి ఇల్లు నిర్మించి సొంతింటి కల నెరవేర్చినట్లు‌న్నారు. ఫేజ్ 2లో ఇల్లు మంజూరైన 96 మంది లబ్ధిదారులకు ఇంటి దస్తావేజులు, తాళాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె.వి.పద్మావతి, టిడ్కో డిఇఇ ఓ.వి.రాజు, ఎఇలు మోహన్, సుధీర్, మున్సిపల్ కౌన్సిలర్లు త్రులికి సత్యనారాయణ, ఆరేళ్ల వీరరామయ్య, వప్పల దుర్గారావు, కట్టా రాజబాబు, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గవరసాని సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం కట్టమూరు గ్రామంలో వెలుగు ఎపిఎం సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన నాలుగవ విడత ఆసరా పథకంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాని సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, సర్పంచ్ దిమ్మల పుష్పలత్యం, ఆలయ చైర్మన్ మేడిద వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వివాదంలో సామూహిక మరుగుదొడ్డి స్థలం

ఆక్రమణలకు పాల్పడుతున్నారని స్థానికుల ఆగ్రహం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లి పంచాయతీ దివాణం తోటలోని సామూహిక మరుగుదొడ్డి స్థలం వివాదం కొనసాగుతోంది. కొన్నేళ్ల నుంచి ఖాళీగా ఉన్న స్థలం ఎవరిది అనే అంశంపై వివాదాలు చోటు చేసుకున్నాయి. కాట్రావులపల్లి బంగ్లాతోటలో సామూహిక మరుగుదొడ్డి ఉండేది. 2008లో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో దీన్ని తొలగించారు. అప్పటి నుంచి ఆ స్థలం ఖాళీగా ఉంది. దీంతో ఆ కాలనీ వాసులు ఆ భూర్వులకు ఈ స్థలాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఈ స్థలం చుట్టూ గ్రామానికి చెందిన ఎ.వీరబాబు ఇటీవల ప్రహరీ నిర్మించాడు. దీంతో కాలనీ వాసులు అదే స్థలంలో దేవుని విగ్రహాలు పెట్టి భజనలు ప్రారంభించారు. అప్పటి నుంచి ఇరువురి మధ్య వివాదం నెలకొంది. 2008లో తమకు ప్రభుత్వం పట్టాలిచ్చిందని, ఆ స్థలంలో ప్రహరీ నిర్మించుకున్నామని చెబుతున్నారు. సామూహిక మరుగుదొడ్డి స్థలానికి ఎలా పట్టాలు ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి గణేష్‌బాబును వివరణ కోరగా ఆ స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారో లేదా అనేది పరిశీలించాల్సి ఉందన్నారు.

సామూహిక మరుగుదొడ్డి స్థలంలో నిర్మించిన గోడ

ఇక్కడ సినిమా హాలు ఉండేది. దీని వెనుక ఈ స్థలంలో మహిళలు బహిర్భూమి కి వెళ్లేవారు. పంచాయతీ వారు కూడా ప్రహరీ నిర్మించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి రావడంతో దానిని తొలగించారు. ఇక్కడ తుప్పలు ఉండేవని వాటిని తొలగించి, అందరం డబ్బులు వేసుకుని ప్రహరీ నిర్మించుకున్నాం. గ్రామానికి చెందిన వీరబాబు స్థలాన్ని ఆక్రమించుకుని ప్రహరీ నిర్మిస్తే నిలుపుదల చేశాం.

- పిల్లా నాగలక్ష్మి, దివానపు వీధి, కాట్రావులపల్లి

పంచాయతీకి తెలీకుండా పట్టాలా...

పంచాయతీలో ఈ స్థలానికి సంబంధించి ఎటువంటి తీర్మానం చేయలేదు. వారికి తెలియకుండా పట్టాలు ఎలా వచ్చాయి? దీన్ని కమ్యూనిటీ స్థలంగానే ఉంచాలి.

- తుమ్మ వీరవెంకటసత్యనారాయణ, కాట్రావులపల్లి

పట్టాలు పరిశీలించాల్సి ఉంది

సామూహిక మరుగుదొడ్డి స్థల వివాదం తమ దృష్టికి వచ్చింది. అయితే ఈ స్థలానికి పట్టాలు ఉన్నాయా? లేదా అనేది రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- శ్రీదేవి, తహశీల్దార్

హోం మంత్రిని కలిసిన ఎంఎల్ఎ అశోక్

హోంమంత్రితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీనివాస్ అశోక్

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదుచ్చేరి హోంమంత్రి నమశ్శివాయంను తన స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యానాం సమస్యలను చర్చించినట్లు ఎంఎల్ఎ స్థానిక మీడియాకు తెలిపారు. ముఖ్యంగా ఒఎన్‌జిసి నుంచి మత్స్యకారులకు రావలసిన వేట నష్టపరిహారం సాధ్యమైనంత త్వరగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారిని నియమించాలని, విద్యా శాఖలో పనిచేస్తున్న పార్ట్ టీచర్స్, ఖాదీలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా అంశాల పట్ల హోంమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఉద్యోగాలకు ఫార్మసీ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - గండేపల్లి

ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఫార్మసీ కళాశాలకు చెందిన విద్యార్థులు బెంగుళూరుకు చెందిన మెడ్ టెక్ ఫార్మా కంపెనీ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో ఆదిత్య ఫార్మసీ కళాశాలకు చెందిన 10 మంది, ఫార్మసీ కళాశాలకు చెందిన 23 మంది మొత్తం 33 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.2.80 లక్షల వార్షిక వేతనం లభిస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ డి.సతీష్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.హరికృష్ణ అభినందించారు.

ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన సేవలు

ప్రజాశక్తి - కాకినాడ

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మరిన్ని మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయని నగర పాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. స్థానిక జగన్నాధపురం 25వ డివిజన్ పరిధిలోని న్యూ మున్సిపల్ జంక్షన్ సచివాలయంలో మంగళవారం ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ కార్పొరేషన్ పరిధిలో 83 వేలమంది లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ కార్డులకు అర్హులుగా గుర్తించారన్నారు. సుమారు 74 వేల కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకాగ్రతతోనే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

విద్యార్థులకు పేడ్లను బహుకరిస్తున్న ఆర్‌జెడి నాగమణి

ప్రజాశక్తి - కాకినాడ

ఏకాగ్రతతో పరీక్షలు రాయడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చునని ఆర్‌జెడి జి.నాగమణి అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు నైపుణ్యం, స్వయం అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళిక అనే అంశాలపై గాడిమొగ రిలయన్స్ ఇండస్ట్రీస్ మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పరీక్షలు రాసేందుకు సిద్ధపడే విద్యార్థులు ప్రశాంతతతో విద్యను అభ్యసించాలని సూచించారు. ఏకాగ్రతతో పరీక్షలు రాయడం ద్వారా ఫలితాలు పొందవచ్చునని తెలిపారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు, జెఎన్‌టియుకె ప్రొఫెసర్ డాక్టర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణ 'పరీక్షలు - భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక' అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. రిలయన్స్ సంస్థ ధీరూభాయ్ అంబానీ చిత్రంతో కూడిన పరీక్షల పేడ్, వ్యక్తిత్వ వికాస కరదీపికను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ మెకానికల్ హెడ్ డి.వేణుగోపాలరావు, సిఎస్ఆర్ ప్రతినిధి పోతాప్రగడ సుబ్రహ్మణ్యం, పడాల చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయం వద్ద రెక్కీపై ఫిర్యాదు

ప్రజాశక్తి - కాకినాడ

తమ పార్టీ కార్యాలయం వద్ద రెక్కీ నిర్వహించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీకి చెందిన నేతలు జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. మంగళవారం జిల్లా ఎస్‌పిని పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్, వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు ముత్తా శశిధర్, పంతం నానాజీలు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఠాపురం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మాదేపల్లి శ్రీనివాసరావుపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జనసేన పార్టీ కార్యాలయం వద్ద రెక్కీ నిర్వహించారని తెలిపారు. ఈ రెక్కీ గల కారణాలపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతో ప్రశాంతంగా ఉండే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎన్నడూ లేనివిధంగా రెక్కీలు నిర్వహించడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఉందన్నారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి బాధ్యులను అదుపులో తీసుకోవాలని కోరారు. ఎస్‌పిని కలిసిన వారిలో వరుపుల తమ్మయ్యబాబు, దాసరి కిరణ్ పాల్గొన్నారు.

బిసిల ప్రగతి టిడిపితోనే సాధ్యం

జయహో బిసి సభలో మాట్లాడుతున్న వనమాడి కొండబాబు

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్రంలో బిసిల ప్రగతి టిడిపితోనే సాధ్యమని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. స్థానిక దుమ్ములపేట శ్రీరామ్ సెంటర్‌లో జయహో బిసి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బిసిల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటున్నారు. బిసిలకు అత్యున్నత పదవులు కల్పించి గౌరవించిన పార్టీ టిడిపి అని అన్నారు. బిసిలపై జరిగిన దాడులపై ప్రశ్నించిన బిసిలను అణగతొక్కిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 2019 ఎన్నికల్లో జగన్ చెప్పిన మోసపూరిత మాటలు విని బిసిలు జగన్‌ని గెలిపించారని, అయితే అధికారంలోకి వచ్చాక బిసిలను అణిచివేశారని అన్నారు. గతంలో బిసిల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో రద్దు చేసి బిసిలను మోసం చేశారని గుర్తు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి యనమల కృష్ణుడు మాట్లాడుతూ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి చైర్మన్ పదవులు ఇచ్చి కనీసం కుర్చీలు కూడా లేకుండా చేశారని దుయ్యబట్టారు. బిసిల ద్రోహి జగన్ అని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసిలకు రక్షణ చట్టం తీసుకురావడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ పరిశీలకులు నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక్క అవకాశం అని అడిగి అధికారం చేపట్టిన జగన్ ప్రభుత్వం బిసిలను తీరని అన్యాయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర బిసి సెల్ అధ్యక్షులు ఓమ్మి బాలాజీ, మల్లిపూడి వీరు, మెంటాపాయ, దండుప్రోలు నాగబాబు, గదుల సాయిబాబా, తుమ్మల కొండలరావు, తుమ్మల సునీత రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన

ఫిజియోథెరిఫీని పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని మంగళవారం మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర్ శర్మ, విశాలిక.చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లల హాజరును నమోదు చేశారు. భవిత కేంద్రం నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిజియోథెరపీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లల శారీరక సమస్యలను ఫిజియోథెరపిస్టును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 3వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
E.P. No. 2/2023 in O.S. No. 273/2021

Between:
అల్లంకి శివప్రసాద్ **..DHR/Plaintiff**
మరియు
వెలగ జగదీశ్వర వీర వెంకట ప్రసాద్, S/o. సత్తిరాజు, హిందువు, డో.నెం. 45-2-29, ఆంధ్రా నగర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా. **...JDR/Defendant**

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు కోర్టు ద్వారా సేల్స్ నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. పై నెంబరు E.P. Sales ప్రొసీడింగ్స్‌లో **ది. 28-2-2024 మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసి ఉన్నది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడం జరిగినది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
జి.యు.వి.బి.రాజు
రాజమండ్రి DHR తరపు న్యాయవాది
ది.07-02-2024 రాజమండ్రి

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 3/2022 in O.S. No. 36/2021

Between:
పోలవరపు సత్యన్నారాయణ **..DHR/Plaintiff**
మరియు
సిర్రా జేమ్స్ డేవిడ్, S/o. డేవిడ్‌రాజు, డో.నెం. 101-8-312, లత ప్లాజా, చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎదురుగా, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా. **...JDR/Defendant No.2**

పై నెంబరు E.P. లో JDR అయిన మీకు కోర్టు ద్వారా సేల్స్ నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. పై నెంబరు E.P. Sales ప్రొసీడింగ్స్‌లో **ది. 12-2-2024 మీ హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసి ఉన్నది. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడం జరిగినది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
తాడిచర్ల శ్రీనివాసరావు
DHR తరపు న్యాయవాది
రాజమండ్రి రాజమండ్రి
ది.07-02-2024 సెల్: 9652011520

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, డోర్ నెం. 4-1X, పురుషోత్తపల్లి, నిడదవోలు మండలం, జుజ్జవరపు రాహుల్, S/o. రవి అను నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **V4829727,** ది. 24-01-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం నా స్వగ్రామము అయిన పురుషోత్తపల్లి నుండి నిడదవోలు వెళ్ళుచుండగా నిడదవోలులో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. కావున ఎవరికైన దొరికినచో ఈ నెంబరుకు అడ్రసుకు తెలియజేయగలరు.

జుజ్జవరపు రాహుల్
S/o. రవి
సెల్: 9393533244

దస్తావేజులు పోయినవి

తూ॥గో॥ జిల్లా, కొవ్వూరు పట్టణంకు చెందిన శ్రీమతి వర్రి అరుణ జ్యోతి, భర్త: సత్య వెంకట సన్యాసి రావు నాయుడు తెలియ జేసుకొనునది.., నాకు తూ॥గో॥ జిల్లా బొమ్మూరులో ఆర్.ఎస్. నంబర్ 101 లో ప్లాట్ నంబర్ 24 లో 210-83 చ॥గ॥ ఇంటి స్థలము కలదు. ఈ ఆస్తికి సంభందించి కడియం సబ్-రిజిస్టర్ కార్యాలయంలో 2590/2001 నంబర్‌తో రిజిష్టర్ కాబడిన లింకు డాక్యుమెంట్ మరియు కొలమూరు గ్రామంలో ఆర్.ఎస్.నంబర్ 748/2లో ప్లాట్ నంబర్ 6 తో 318 చ॥గ॥ ఇంటి స్థలముకు చెందిన పిడింగోయ్య సబ్-రిజిస్టర్ కార్యాలయంలో 6210/2004 నంబర్‌తో రిజిష్టర్ చేయబడిన లింకు దస్తావేజులు మొత్తం రెండు లింకు దస్తావేజులు ది.02-02-2024వ తేదీన జిరాక్స్ నిమిత్తం నా ఇంటి వద్దనుండి నా భర్తతో కలసి బైక్ పై కొవ్వూరు మెయిన్ బజార్‌కు వెళు చుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దరిమిలా చుట్టుప్రక్కల వెతికిననూ కనిపించలేదు. కావున ఈ ఒరిజినల్ లింకు దస్తావేజులు దొరికిన వారు దయచేసి క్రింద తెలియజేసిన అడ్రస్‌కు సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాను.

శ్రీమతి వర్రి అరుణ జ్యోతి,
భర్త: సత్య వెంకట సన్యాసి రావు నాయుడు,
జి.వి.కే.అవెన్యూ అపార్ట్‌మెంట్,
భాష్యం స్కూల్ ఎదురుగా, రైల్వే స్టేషన్ సమీపంలో,
కొవ్వూరు-534350. సెల్: 91333 32383

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 125/2023

బిట్వీన్:
శ్రీమతి చల్లా విజయ **-పిటీషనరు**
మరియు
శ్రీ చల్లా శ్రీనివాస్ **-రెస్పాండెంటు**

రెస్పాండెంటు: చల్లా శ్రీనివాస్, తండ్రి: లేటు కృష్ణారావు, C/o. చల్లా జ్యోతి, 55 సం॥రాలు, సెక్యూరిటీ గార్డ్, డోర్ నెం. 61-5-11, పి.యన్.టి. కాలనీ, 23వ వార్డు, రాజమండ్రి, సెల్: 9705669964.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మీపై విడాకులు పిటిషను దాఖలు చేసిన దర్మిలా రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించియున్నప్పటికి మీరు తీసుకొనని కారణముగా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు అమలు నిమిత్తం వాయిదా వేసియున్నారు. **ది. 22-2-2024వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** లగాయితూ మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 22-2-2024

ముద్దన శ్రీనివాసరావు, న్యాయవాది
పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం మండలం
సెల్: 9948337320

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
Present: Smt. P.Ramalakshmi Patnaik
A.A.C.F. No. 48 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ***...Disputant***
AND
V.Linga Raju and Others ***...Opponents***

Opponent-1: Veduruparthy Linga Raju, S/o. Ramachandra Murthy, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

Opponent-4: Veduruparthy Raja Rajeswari, W/o. Linga Raju, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 10,82,440/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 4 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దాఆలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
Present: Smt. P.Ramalakshmi Patnaik
A.A.C.F. No. 46 of 2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ***...Disputant***
AND
V.Linga Raju and Others ***...Opponents***

Opponent-1: Veduruparthy Linga Raju, S/o. Ramachandra Murthy, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

Opponent-4: Veduruparthy Raja Rajeswari, W/o. Linga Raju, Business, R/o. D.No. 4-19-56, F.No. 302, R.K.Square Apartment, Iswarya Nagar, Mandapeta.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 3,65,041/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1 మరియు 4 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దాఆలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada
Present: Smt. P.Ramalakshmi Patnaik
A.A.C.F. No. 356 of 2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd.,) Mandapeta Branch, Rep. by its Foreman/ Branch Manager ***...Disputant***
AND
G.Lakshmi and Others ***...Opponents***

Opponent-1: Garapati Lakshmi, W/o. V.Kishore Kumar, D.No. 2-498, Road No.2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

Opponent-4: Vattikuti Krishna Kishore, S/o. V.Satyanarayana, Business, R/o. D.no. 2-498, Road No. 2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

Opponent-6: Vattikuti Satyanarayana, S/o. Sri Rama Murthy, Property Holder, R/o. D.No. 2-498, Road No.2, Iswarya Nagar, Ramanayyapeta, Kakinada.

పై నెంబరు దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వార్కి రావలసిన బాకీ **రూ. 14,09,205/-లు** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో అపోనెంట్స్ 1, 4 మరియు 6 ల హాజరు నిమిత్తం ది. 20-02-2024వ తేదీకి వాయిదా ఉన్నది. పై దాఆలో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజున అనగా **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By order of
DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P. No. 69/2023

Between:
Pemmadi Ramaraju ***...Petitioner***
AND
Shankar Sahoo and Others ***...Respondents***

Notice to Respondent:
R-1: Shankar Sahoo, S/o. Antaka Sahoo, Hindu, age 27 years, D.No. 21, 3rd Jatti, Capstar One barji, Fishing Harbor, Vakalapudi Village, Kakinada Rural Mandal, E.G.Dt., PIN: 533005. (Rider of Hero Glamour Motor Cycle bearing Regd. No. AP 05 EQ 0615).

R-2: Karri Kumari, W/o. Chinna Appalanaidu, D.no. 92-3, BC Peta, Rowthulapudi Village, Routhulapudi Mandal, E.G.Dt., Pin: 533446 (Owner of Hero Glamour Motor Cycle bearing Regd. No. AP 05 EQ 0615).

In the above M.V.O.P. No. 69/2023 the 1st and 2nd Respondents hearing date stand posted **to 23-02-2024 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.

Hearing date: 23-02-2024

N.RAJASEKHAR
Amalapuram Advocate, Amalapuram
Dt. 03-02-2024 Cell: 9849193665

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P. No. 91/2023

Between:
Muramalla Sitamma and Others
(Petitioners 3, 4 are being minors represented by their mother and natural guardian Muramalla Vijaya P1) ***...Petitioners***
AND
Gorrella Sathyanarayana and Others ***...Respondents***

Notice to Respondent:
R-1: Gorrela Sathyanarayana, S/o. Veeraju, Hindu, age 58 years, Door No. 4-28, Nagavamsam Peta, Someswaram, Rayavaram Mandal, E.G.Dt., Pin: 533261. (Driver of Lorry bearing Regd. No. AP 05 V 3879)

R-2: Laleti Satyavathi, C/o. Sai Kumar, Hindu, age 40 years, Door No. 5-81/1, Kapula Street, Someswaram Village, Rayavaram Mandal, E.G.Dt., Pin: 533261. (Owner of Lorry bearing Regd. No. AP 05 V 3879)

In the above M.V.O.P. No. 91/2023 the 1st and 2nd Respondents hearing date stand posted **to 22-02-2024 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex-party in your absence.

Hearing date: 22-02-2024

N.RAJASEKHAR
Amalapuram Advocate, Amalapuram
Dt. 03-02-2024 Cell: 9849193665

దావా ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో, పెద్దాపురం
I.A. 60/2023 in O.S. No. 39/2023

బిట్వీన్:
జోకా మణికంఠ **-వాది**
అండ్
భీమవరపు బాబ్జీ **-ప్రతివాది**

ప్రతివాది అడ్రసు:
భీమవరపు బాబ్జీ, S/o. చంటిబాబు, వయస్సు 31 సం॥లు, డో.నెం. 1-57, రామవరం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ డిస్ట్రిక్ట్.

పై నెంబరు దావాలో మీపై కోర్టులో దావా పరిహారం నిమిత్తం వాదిగారు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది అయిన భీమవరపు బాబ్జీ, S/o. చంటిబాబు అనే మీకు కోర్టు వారు ఎన్నిమార్లు సమన్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై దావా I.A. 60/2023 in O.S. No. 39/2023 పెద్దాపురం కోర్టులో ది. 20-02-2024 వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 20-02-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు అయి పై దావాలో మీకు ఉన్న ఆక్షేపణలు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాము. లేనిచో దావా మరియు పిటిషన్లు మీకు పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

వందే విజయ రాజ్‌కుమార్
వాది/పిటిషనర్ తరపున అడ్వకేట్
సామర్లకోట, సెల్: 8555051549

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 18/2022 in O.S. 7/1998

గుత్తుర్తి మంగతాయారు & ఇతరులు ***...DHRs/ Plaintiffs***
AND
గుబ్బల నేరెళ్ళు మరియు ఇతరులు ***...JDRs/ Defendants***

To:
JDR-10: బవిరిశెట్టి గంగాధరరావు, S/o. సత్యన్నారాయణ, 42 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 13-1-65, గొల్లవీధి, పిఠాపురం, కాకినాడ జిల్లా.

JDR-11: గుబ్బల మహలక్ష్మి, W/o. గంగాధరరావు, 40 సం॥లు, గృహిణి, డో.నెం. 13-2-140, మాధవస్వామి చెరువు, పిఠాపురం, కాకినాడ జిల్లా.

పై నెంబరు E.P లో 10వ మరియు 11వ JDR లు అయిన బవిరిశెట్టి గంగాధరరావు మరియు గుబ్బల మహలక్ష్మి అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.P. 18/2022 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించిన సదరు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీక తెలియజేయునది ఏమనగా, మీరు **ది. 14-02-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియజేసుకొనవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాము.

//By Order of the Hon'ble Senior Civil Judge's Court, Pithapuram//

G.SURYAPRAKASH RAO, Advocate
Pithapuram, Cell: 7013642337